RNI: TELTEL12215
www.prabhathasuryudu.com
https://youtube.com/@UstudioTV

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక

WANTED
ప్రభాత సూర్యుడు
www.prabhathasuryudu.com
రిపోర్టర్స్ కావలెను
తెలుగు పత్రికారంగ చరిత్రలో ఒక కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టి సమకాలీన అంశాలను సంక్షిప్తంగా అందిస్తూ... ప్రజాధరణ పొందుతున్న ప్రభాత సూర్యుడు జాతీయ దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా ఇన్‌ఛార్జీలు, నియోజకవర్గాలు, మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను.
కనీస విద్యార్హత, సమకాలీన సమస్యలపై అవగాహన.. తెలుగు భాషపై ప్రావీణ్యం కలిగిన అభ్యర్థులు సంప్రదించగలరు. అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
prabhathasuryudueditor@gmail.com
https://youtube.com/@UstudioTV
94940 54338

RANGAREDDY | EDITION : 01 | VOLUME :155 | EDITOR: CHERUKU UPENDAR, | DATE : WEDNESDAY 19 OCTOBER 2023 | PAGES: 4 | RATE: Rs.5/-
రంగారెడ్డి | సంపుటి : 01 | సంచిక : 155 | ఎడిటర్ : చెరుకు ఉపేందర్ | తేదీ : గురువారం 19 అక్టోబర్ 2023 | పేజీలు : 4 | వెల : 5/-

# మోడీ చేతిలో.... బీఆర్ఎస్ రిమోట్



## విజయభేరి సభలో రాహుల్, ప్రియాంక గాంధీ

ములుగు- ప్రభాత సూర్యుడు

తెలంగాణ ప్రజల కలలను ముఖ్యమంత్రి కేసీఆర్ విస్మరించారని, తెలంగాణ ప్రజల ఆకాంక్షను బీఆర్ఎస్ ప్రభుత్వం విచ్ఛిన్నం చేసిందని, అందుకే ఇప్పుడు మన రాష్ట్రంలో జరగనున్న ఎన్నికల్లో.. దొరల తెలంగాణ కావాలో.. ప్రజల తెలంగాణ కావాలో తేల్చుకోవాలని కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ పిలుపునిచ్చారు. ముందుగా డిల్లీ నుంచి హైదరాబాద్‌కు ప్రత్యేక విమానంలో బేగంపేట్ విమానాశ్రయానికి చేరుకున్న వారు.. అక్కడినుంచి హెలికాప్టర్‌లో రామప్ప దేవాలయానికి చేరుకున్నారు. అక్కడ పెద్దఎత్తున కార్యకర్తలు, నాయకులు స్వాగతం పలికారు. రామప్ప దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రామప్ప నుంచి బస్సుయాత్ర ప్రారంభించారు. ముందుగా ములుగు జిల్లా రామానుజపురం గ్రామంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు రాష్ట్ర కాంగ్రెస్ నేతలతో కలిసి బస్సులో వెళ్లారు. సభా వేదిక మీదికి చేరిన రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీకి ములుగు ఎమ్మెల్యే సీతక్క, కాంగ్రెస్ నేత కొండ సురేఖ బతుకమ్మలతో స్వాగతం పలికారు. అనంతరం వారు మాట్లాడుతూ.. జీవితంలో రామప్ప వంటి అందమైన, అద్భుతమైన ఆలయం ఇప్పటికీ చూడలేదంటూ రామప్ప ఆలయ విశిష్టతను కొనియాడారు. అమరవీరులు శ్రీకాంతాచారి ఆశలకు అనుగుణంగా తెలంగాణ ప్రభుత్వం నడుచుకోకపోవడం దురదృష్టకరమన్నారు. 2004లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇస్తామని హామీ ఇచ్చిందని, దాని ప్రకారమే 2014లో ఆ హామీని నిలబెట్టుకున్నామని, తమకు నష్టం జరుగుతుందని తెలిసినా తెలంగాణ ఇచ్చి ప్రజల కలను నిజం చేశామని తెలిపారు. కానీ ప్రత్యేక తెలంగాణలో సామాజిక న్యాయం జరగడంలేదని, బీఆర్ఎస్ ప్రభుత్వ మంత్రివర్గంలో కేవలం ముగ్గురు బీసీ మంత్రులు మాత్రమే ఉండటం ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ అని అభివర్ణించారు. ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ముఖ్యమంత్రి కేసీఆర్ పూర్తిగా విఫలమయ్యాడని విమర్శించారు. మూడు ఎకరాల భూమి, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఎంతమందికి వచ్చాయో ప్రజలు గమనిస్తున్నారన్నారు. మోసపూరిత హామీలతో

మిగతా 2లో



తెలంగాణ ఎన్నికల్లో

# జనసేన ఎంట్రీ

- పవన్ మద్దతు కోరిన బీజేపీ
- పోటీకి ఆసక్తి చూపుతున్న జనసైనికులు

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

తెలంగాణ ఎన్నికల్లో జనసేన ఎంట్రీ ఇవ్వనుంది. ఆ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఇప్పటికే పలు కార్యక్రమాలతో బిజీ, బిజీగా గడుపుతున్నారు. అంతర్గత సమావేశాలు నిర్వహించుకుని పార్టీ పరిస్థితిని అంచనా వేసుకుంటున్నారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో జనసేన మిత్రపక్షం బీజేపీకి మద్దతు ప్రకటించిన సంగతి తెలిసిందే. కొత్త రాష్ట్రంలో రాజకీయ గందరగోళానికి తావివ్వరాదని పోటీ దూరంగా ఉంటున్నట్టు

మిగతా 2లో

# పాలమూరులో అభివృద్ధి పరుగులు

- హైదరాబాద్‌లో మరో లక్ష డబుల్ బెడ్‌రూం ఇండు
- బీఆర్ఎస్‌ను అధికారంలో నిలబెట్టండి
- జడ్చర్ల, మేడ్చల్ ప్రజా ఆశీర్వాద సభల్లో సీఎం కేసీఆర్

మేడ్చల్-ప్రభాత సూర్యుడు

వ్యవసాయం పాడుబడి తిండి గింజలు లేక ఆకలి చావులు జరిగే పాలమూరు.. అంబలి కేంద్రాలతో ఆకలి తీర్చుకునే స్థాయి నుంచి పాలు గూరే జిల్లాగా అభివృద్ధిలో దూసుకుపోతున్నదని, హైదరాబాద్‌లో మరో లక్ష డబుల్ బెడ్‌రూం ఇండ్లు నిర్మించి ఇస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు (కేసీఆర్) అన్నారు. బుధవారం జడ్చర్ల, మేడ్చల్ నియోజకవర్గ కేంద్రాల్లో నిర్వహించిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభల్లో సీఎం కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గంలో ఎమ్మెల్యే చర్లకోల లక్ష్మారెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో సీఎం మాట్లాడారు. రాష్ట్రం ఏర్పడక ముందు పాలమూరు జిల్లాలో ఏ మూలకు వెళ్లినా పుట్టెడు దుఃఖంతో వలస బాట పట్టే వారే మనకు కనిపించేవారన్నారు. ఇప్పుడు దేశ నలుమూలల నుంచి పాలమూరు జిల్లాకు వలసలు వస్తున్న విషయం గుర్తించుకోవాలన్నారు. రాష్ట్ర ఏర్పాటులో ప్రధాన భూమిక పోషించిన పాలమూరు కీర్తి చరిత్రలో శాశ్వతంగా ఉంటుందని తెలిపారు. గతంలో తాను, జయశంకర్ కలిసి నారన్నపేట వెళ్లి

మిగతా 2లో



## జడ్జీల నియామకం బదిలీలకు రాష్ట్రపతి ఆమోదం

తెలంగాణ హైకోర్టులో ఇద్దరు న్యాయమూర్తులు బదిలీ



న్యూఢిల్లీ -ప్రభాత సూర్యుడు

దేశ వ్యాప్తంగా పలు హైకోర్టుల్లో 17 మంది న్యాయమూర్తులు, అదనపు న్యాయ మూర్తుల నియమాకానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోద ముద్ర వేశారు. అలాగే పలు హైకోర్టుల్లో విధులు నిర్వహిస్తోన్న 16 మంది న్యాయమూర్తుల బదిలీకి గ్రీన్ సిగల్ ఇచ్చారు. ఈ మేరకు కేంద్ర న్యాయశాఖ సహాయ మంత్రి అర్జున్ మెఘావాల్ ట్విట్టర్(ఎక్స్)లో ఈ విషయాన్ని వెల్లడించారు. ఇందులో తెలంగాణ హైకోర్టుకు చెందిన జస్టిస్ మున్నూరి లక్ష్మణ్ రాజస్థాన్ హైకోర్టుకు, జస్టిస్ జీ. అనుపమ చక్రవర్తి పాట్నా హైకోర్టుకు బదిలీ అయ్యారు. కర్నాటక హైకోర్టులో న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ నరేంద్ర జీ ఆంధ్రప్రదేశ్ కు బదిలీ

మిగతా 2లో

# బీఆర్ఎస్‌కు భారీ షాక్..!

- హస్తం గూటికి మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మేడ్చల్ జిల్లా పరిషత్ చైర్మెన్ శరత్ చంద్రారెడ్డి
- కండువా కప్పి ఆహ్వానించిన రేవంత్‌రెడ్డి
- బయ్యారంలో భారీ సంఖ్యలో ప్రజాప్రతినిధుల రాజీనామా
- పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక

బయ్యారం-ప్రభాత సూర్యుడు

జన బలంతో ముందుకు వస్తున్న కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించాలని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి అన్నారు. నోట్ల కట్టలతో వచ్చే వాళ్లకు బుద్ధి చెప్పాలన్నారు. బుధవారం మేడ్చల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, మేడ్చల్ జిల్లా పరిషత్ చైర్మెన్ మలిపెద్ది శరత్ చంద్ర రెడ్డి.. బీఆర్ఎస్ పార్టీకీ రాజీనామా చేసి వారి అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతాప సింగారంలోని మలిపెద్ది సుధీర్ రెడ్డి నివాసానికి వెళ్లిన రేవంత్ రెడ్డి.. సుధీర్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ,, సుధీర్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరి గొప్ప నిర్ణయం తీసుకున్నారన్నారు. ఎమ్మెల్యేగా మేడ్చల్ నియోజకవర్గాన్ని సుధీర్ ఎంతో అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపిస్తే మేడ్చల్ ప్రాంతాన్ని అన్ని రకాల అభివృద్ధి చేసే బాధ్యత తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు. మల్కాజ్‌గిరి పార్లమెంటు నియోజకవర్గంలోని 7 అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తంచేశారు. టికెట్ రాని వారు తనను తిట్టినా కుటుంబ పెద్దగా వాళ్ల బాధను అర్థం చేసుకుంటున్నానని.. వారికి భవిష్యత్‌లో న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.



మలిపెద్ది సుధీర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూములను ఇష్టానుసారంగా కబ్జా చేసి ప్రజల సొమ్మును దోచుకున్న మంత్రి మల్లారెడ్డి నుంచి ఈ ప్రాంతాన్ని విముక్తి చేయడమే మనందరి ఏకైక లక్ష్యమని స్పష్టంచేశారు. మేడ్చల్ అసెంబ్లీ నుంచి తోటకూర వజ్రేష్ యాదవ్ (జంగయ్య యాదవ్) గెలుపు కోసం శక్తి వంచన లేకుండా కృషి చేద్దామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కాగా, రేవంత్‌రెడ్డి వచ్చే ముందు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో సుధీర్‌రెడ్డి ఇంటి ముందు సందడి నెలకొంది. అయితే ఎన్నికల అధికారులు ఎంపీడీఓ అరుణ, ఇతర అధికారులు ర్యాలీలకు, సమావేశాలకు అనుమతి లేదని సుధీర్ రెడ్డిని ఇంట్లోకి వెళ్ళి ప్రశ్నించగా తన ఇంట్లోకి వచ్చి ఇలా అడగడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మేడ్చల్, ఉప్పల్ నియోజక వర్గాల అభ్యర్థులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**బయ్యారంలో భారీ సంఖ్యలో ప్రజాప్రతినిధుల రాజీనామా..**

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ ఇస్తూ..

మిగతా 2లో

# జంపింగ్... జంపాంగ్



హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

తెలంగాణలో జంపింగ్ సీజన్ మొదలైంది. ఎలక్షన్ షెడ్యూల్ కు ముందే వలసల పర్వం షురూ అయింది. టికెట్ల కేటాయింపు ఖరారు వచ్చేసరికి ఇది మరింత పెరిగింది.చివరి నిమిషం దాకా టికెట్ కోసం ప్రయత్నాలు చేసి..రాదని తెలిసిన వెంటనే కండువా మార్చేస్తున్నారు. కొందరు వెయిట్ చేస్తూనే..ప్రత్యర్థి పార్టీలో కర్చీఫ్ వేస్తున్నారు. టికెట్? కోసం గోడ దూకేందుకు సై అంటున్నారు. ఎన్నికలు సమీపిస్తుండటంతో జంపింగ్ జిలానీల సీజన్ ఊపందుకుంది టికెట్ కోసం ఎవరికి వారు తీవ్ర ప్రయత్నాల్లో ఉంటూనే ముందు జాగ్రత్తగా ఇతర పార్టీలతో అంతర్గతంగా సంప్రదింపులు జరుపుతున్నారు. ఉన్న పార్టీలో టికెట్ వచ్చే అవకాశం లేకపోతే ఇంకో పార్టీలో చేరి పొందే ప్రయత్నం కొందరు చేస్తున్నారు. గట్టిగా టికెట్ కోసం ప్రయత్నిస్తే ఏదో ఒక పదవి రాకపోతుందా అని మరికొందరు అనుకుంటున్నారు. . అసెంబ్లీ ఎన్నికల వేళ బడాబడా నేతలే కాక ద్వితీయ శ్రేణి నేతలకు భారీగా డిమాండ్ పెరిగింది. ఇప్పుడు ఎవరు ఏ పార్టీలో ఉంటారో.. ఏ కండువా కప్పుకుంటారో అర్థంకాని పరిస్థితి నెలకొంది. పార్టీ కోసం పనిచేస్తామంటూనే తెల్లారే సరికే పార్టీ మారుతున్నారు ఇంకొందరు.ఎన్నికల సమీపిస్తున్న జంపింగ్ జంపాంగ్ లు జోరందుకుంటున్నాయి. బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యేల్లో ఐదారుగురికి తప్ప అందరికి మళ్లీ టికెట్లు ఇస్తామని కేసీఆర్ చాలుసార్లు చెప్పారు. అయినా పలు నియోజకవర్గాల్లో సిట్టింగ్ ఎమ్మెల్యేలకు వ్యతిరేకంగా సమావేశాలు నిర్వహించడం, ఫలానా అభ్యర్థికి టికెట్ ఇస్తే తాము పనిచేయబోమని బెదిరించడం,తమకు టికెట్ ఇవ్వాలని కోరడం వంటి ఘటనలు జరుగుతున్నాయి. ఇలాంటి నియోజకవర్గాల్లో సమస్యను పరిష్కరించేందుకు బీఆర్ఎస్ ప్రయత్నిస్తోంది. అవసరమైన నియోజకవర్గాల్లో బలమైన నాయకులను పార్టీలోకి ఆకర్షించే ప్రయత్నం చేస్తోంది.బడా నేతలనే కాదు చోటామోటా లీడర్ల సైతం గాలం వేస్తోంది.బీఆర్ఎస్ అన్ని పార్టీల కంటే ముందు అభ్యర్థుల జాబితా ను విడుదల చేసింది. ఈ జాబితా వచ్చిన వెంటనే టికెట్ ఆశించి భంగపడ్డ నాయకులు కాంగ్రెస్ లోకి జంప్ అయ్యారు. దీంతో నియోజకవర్గల్లో ప్రత్యర్థి పార్టీలో బలం ఉన్న నాయకులను చేర్చుకుంటే మిగిలిన పార్టీలను దెబ్బతీయవచ్చన్న ఆలోచనలో బీఆర్?ఎస్? పార్టీ ఉంది. ఆయా నాయకులు కొన్నిచోట్ల ఎమ్మెల్యేలతో విభేదాల కారణంగా ప్రత్యామ్నాయం గురించి ఆలోచిస్తున్నారు. మరికొందరు వేరే పార్టీలో టికెట్ గ్యారంటీగా వస్తుందని ఆశించి పార్టీలోకి చేరుతున్నారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గ స్థాయి, ద్వితీయ శ్రేణి నాయకుల ఫిరాయింపులు పెరిగే అవకాశాలున్నాయి. టికెట్ ఇస్తే భారీగా ఖర్చు చేయడానికి ఏ మాత్రం వెనకాడకుండా టికెట్ కోసం ప్రయత్నిస్తున్న వారి సంఖ్య ఎక్కువగానే ఉంది. ప్రైవేటు విద్యాసంస్థలు, మద్యం, రియల్ ఎస్టేట్.. తదితర వ్యాపారాల్లో ఉన్న వ్యక్తులు టికెట్ కోసం పోటీపడుతున్నారు. ఇప్పటికే జిల్లా పరిషత్, పురపాలక సంస్థల ఛైర్మన్లుగా ఉన్నవారు కూడా తదుపరి గమ్యం శాసనసభ అంటూ హోరాహోరీ ప్రయత్నం చేశారు. ఇలా ప్రయత్నం చేసి టికెట్ దక్కపోయే సరికి ప్రత్యామ్నాయం వెతుక్కుంటున్నారు.ఆర్నెళ్లుగా జంపింగ్ సీజన్ కొనసాగుతోంది.ఎలక్షన్ షెడ్యూల్ కు ముందు..తర్వాత ఇది మరింత ఊపందుకుంది. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ కు , కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్ కు పలువురు నేతలు మారారు. అటోళ్లు ఇటు..ఇటోళ్లు అటు చేరిపోయారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల్లోనే జంపింగ్ లు ఎక్కువగా ఉంటున్నాయి.మునుగోడు బై పోల్ టైమ్ లో బీజేపీలోకి జోరుగా ఉన్న వలసలు?అసెంబ్లీలోకి వచ్చే ఆ జోరులేదు. ఆపార్టీలో చేరి సింగిల్ డిజిట్ లోనే ఉంది. ప్రధానంగా వలసలన్నీ బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్యే ఉన్నాయి.వలసల విషయానికొస్తే తెలంగాణ కాంగ్రెస్ పార్టీ జోష్ లో ఉంది. ఆరు గ్యారంటీ పథకాలు ప్రకటించి ఇప్పటికే జనాల్లోకి వెళ్లిన ఆ పార్టీ ఇప్పుడు చేరికలపై సీరియస్ గా దృష్టి పెట్టింది. బీఆర్ఎస్, బీజేపీలోని అసంతృప్తులకు గాలం వేస్తూ పార్టీలోకి ఆహ్వానిస్తోంది. చాలా మంది నేతలు కేసీఆర్ ను ఓడించాలంటే కాంగ్రెస్ లో చేరడమే బెటర్ అనే నిర్ణయానికి వచ్చారు. అందుకే చాలా మంది సీనియర్ నేతలు ఇప్పుడు కాంగ్రెస్ వైపు చూస్తున్నారు. టీపీసీసీ కూడా అంది వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు ప్రయత్నిస్తోంది. విభేదాలను పక్కన పెట్టి నేతల ఇళ్లకెళ్లి మరీ స్వాగతం పలుకుతోంది.కర్నాటక ఎన్నికల ఫలితాల వరకూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి అస్సలు హైప్ లేదు. ఆ పార్టీ వైపు చూసే నేతలు కూడా లేరు. పైగా కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు కీలక నేతలు ఆ పార్టీని వదిలేసి బీఆర్ఎస్, బీజేపీ గూటికి చేరిపోయారు. ఎన్నికల నాటికి కాంగ్రెస్ పార్టీ ఖాళీ అవడం ఖాయమనుకున్నారు. అయితే ఎన్నికలకు కొన్ని నెలల ముందు సీన్ రివర్స్ అయింది. బీఆర్ఎస్, బీజేపీలోని పలువురు కీలక నేతలు కాంగ్రెస్ వైపు చూశారు.ఎన్నికల గడువు సమీపిస్తుండటంతో అన్ని ప్రధాన రాజకీయ పార్టీలను వలసల గుబులు పట్టి పీడిస్తోంది. ప్రధాన అభ్యర్థులు మొదలు.. బూత్‌స్థాయి కేడర్ వరకు ఇదే పరిస్థితి నెలకొంది. నిన్న మొన్నటి వరకు వెన్నంటే ఉన్న లీడర్లు, కార్యకర్తలు.. అకస్మాత్తుగా పార్టీని వీడి మరో పార్టీలో చేరుతుండటాన్ని నియోజకవర్గ ముఖ్య నేతలు జీర్ణించుకోలేకపోతున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ కాంట్రాక్టులతో అధికార బీఆర్ఎస్ ప్రతిపక్ష కాంగ్రె?స్, బీజేపీ కార్యకర్తలకు గాలం వేస్తుంటే.. అధికార పార్టీపై ద్వితీయ శ్రేణి కేడర్‌లో నెలకొన్న అసంతృప్తి, తెలంగాణ ఉద్యమకారులకు సరైన గుర్తింపు లభించని అసంతృప్తులకు ప్రతిపక్ష పార్టీలు గాలం వేస్తున్నాయి.మారుతున్న రాజకీయ సమీకరణాల నేపథ్యంలో ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్లోకి వలసలు భారీగా ఉంటున్నాయి. బీఆర్ఎస్ లో టికెట్లు దక్కని సిట్టింగ్ ఎమ్మెల్యేలు, టికెట్ ఆశించి భంగపడ్డ కీలక నేతలు, నాయకులు, బీజేపీలో ప్రాధాన్యత దక్కని లీడర్లు..ఇలా ఇప్పుడు వీళ్లందరి గమ్య స్థానం కాంగ్రెస్గా మారిందనే ఇలా పరిస్థితి ఉంది.

# మోడీ చేతిలో 'బీఆర్ఎస్' రిమోట్

(మొదటిపేజీ తరువాయి)

గద్దెనెక్కిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఇంటికో ఉద్యోగం అంటూ ఇచ్చిన హామీని నెరవేర్చలేదని విమర్శించారు. కర్నాటక, చత్తీస్‌ఘడ్, రాజస్థాన్, రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిందని వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతి జరిగిందని, ధరణి పోర్టల్‌లో నిరుపేదల భూములను లాక్కున్నారని అయినా ముఖ్యమంత్రి కేసీఆర్‌పై ఏ ఒక్క కేసు కూడా కేంద్ర ప్రభుత్వం నమోదు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్, బీజేపీ, ఎంఐఎం మూడు పార్టీలు కలిసే స్నేహపూర్వకంగా పనిచేస్తున్నాయని అన్నారు. తెలంగాణలో బీసీల రిజర్వేషన్‌ను 27శాతం నుంచి 23 శాతానికి తగ్గించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. దేశంలోని ప్రజలందరి ఆకాంక్ష కోసమే కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని, ఇందుకోసం బీజేపీపై యుద్ధం చేస్తున్నామని స్పష్టంచేశారు. దీనికి అందరి సహకారం అవసరమని కోరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలను వివరించారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ, ప్రతి మహిళకు మహాలక్ష్మి పథకం పేరుతో ప్రతి నెల రూ.2500 అందిస్తామని, రూ.500కే గ్యాస్ సిలిండర్, రైతు భరోసా పేరుతో ప్రతి ఎకరాకు రూ.15000, రైతు కూలీలకు రూ.12వేలు అందిస్తామన్నారు. ఇందిరమ్మ పథకం పేరుతో రూ.5లక్షలు, నిరుపేదలకు రూ.4000 పెన్షన్, యువకులకు, నిరుద్యోగులకు రూ.5లక్షల ఆర్థిక సాయం, ఆడపిల్లలకు ఎలక్ట్రికల్ స్కూటర్ అందజేస్తామని, మేడారానికి జాతీయ హోదా కల్పిస్తామంటూ హామీల వర్షం కురిపించారు. బీఆర్ఎస్ మోడీ రిమోట్‌తో పనిచేస్తుందని ఆరోపించారు. గిరిజనులు ఆదివాసీల కలలను నెరవేర్చేందుకు ఇందిరా గాంధీ కృషి చేశారని తెలిపారు. కర్నాటకలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఐదు గ్యారంటీ పథకాలను మొదటి రోజే అక్కడి క్యాబినెట్ అమలు చేసిందని, తెలంగాణలో సైతం అదే జరుగుతుందని వివరించారు. ములుగు ఎమ్మెల్యే అభ్యర్థిగా సీతక్కను, భూపాలపల్లి ఎమ్మెల్యే అభ్యర్థిగా గండ్ర సత్యనారాయణరావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సభానంతరం ఆదే బస్సులో భూపాలపల్లికి పయనమయ్యారు. సమావేశంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవంత్ రెడ్డితో పాటు తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌చార్జి మాణిక్‌రావు ఠాక్రే, సీఎల్‌పీ నేత భట్టి విక్రమార్క, ఎంపీ ఉత్తమ్‌కుమార్ రెడ్డి, నాయకులు మధుయాష్కి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జగ్గారెడ్డి, బలరాం నాయక్, పోడెం వీరయ్య, కొండా సురేఖ, పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# పాలమూరులో అభివృద్ధి పరుగులు

(మొదటిపేజీ తరువాయి)

ప్రజల బతుకులు చూసి కంట్లో నీళ్లు వచ్చాయన్నారు. నడిగడ్డ ప్రాంతమైన గద్వాల, అలంపూర్ పరిస్థితులు అలాగే ఉండేవన్నారు. తలాపున నీళ్లు ఉన్నా గుక్కెడు తాగునీళ్లకు నోచుకోని దయనీయ స్థితి నుంచి.. ఇప్పుడు మిషన్ భగీరథ తెచ్చి ఇంటింటికి తాగునీరు అందించామని గుర్తు చేశారు. కిడ్నీలు ఫెయిల్ అయిన వారు హైదరాబాద్‌కు వెళ్లకుండా ఇక్కడే డయాలసిస్ వసతి కల్పించామన్నారు. ఎగువల జూరాల ఉన్న మాట వాస్తవమే కానీ అందులో కేవలం 9 టీఎంసీలకు మించి నీళ్లు నిలువ ఉండవన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాకు అవసరమైన 120 టీఎంసీల నీళ్లు అందాలంటే అది శ్రీశైలం ద్వారానే సాధ్యమని గుర్తు చేశారు. అందుకే ప్రతిపక్ష పార్టీలు ఎంత గగ్గోలు పెట్టినా నేనే డిజైన్ చేసి పాలమూరు-రంగారెడ్డిని రూపొందించానన్నారు. ఇక పాలమూరు అభివృద్ధిని అడ్డుకోవడం ఎవరి తరం కాదన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, పాలమూరు-రంగారెడ్డి, పోతన పథకాలను పూర్తి చేసుకోవడం ద్వారా బంగారు పంటలు పండుతాయన్నారు. అంతేకాదు, హైదారబాద్‌కు సమీపంలో ఉన్న జడ్చర్లను ఐటీ హబ్, పరిశ్రమల కేంద్రంగా తీర్చిదిద్దే బాధ్యత తనదేనని స్పష్టంచేశారు. మరోసారి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, బాప్కారి శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఆల వెంకటేశ్వర్ రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి, శాంత కుమారి, రజిని, చెల్లా వెంకటరామిరెడ్డి, మాజీ స్పీకర్ మధుసూదనాచారి, తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. సమైక్య పాలనలో అరిగోసలు పడ్డ తెలంగాణ.. నేడు స్వరాష్ట్ర పాలనలో దేశంలోనే ఆదర్శవంతమైన రాష్ట్రంగా మారిందని చెప్పారు. ఆనాడు తెలంగాణలో కరెంట్, మంచినీరు లేదని, అడుగడుగునా వివక్షకు గురయ్యామని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి ఆంధ్రాలో అప్పటి సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి అహంకారపూరితంగా.. తెలంగాణ కు ఒక్క రూపాయి ఇవ్వను ఏం చేసుకుంటారో చేసుకోవాలని అంటే.. కాంగ్రెస్ నాయకులు నోరెత్తలేదని గుర్తు చేశారు. నేడు స్వరాష్ట్రంలో తెలంగాణ అన్ని రంగాల్లో అగ్రగామిగా మారిందన్నారు. మేడ్చల్, కుత్బుల్లాపూర్, ఎల్బీ నగర్, ఉప్పల్ ఓ మినీ భారతమనీ, ఇక్కడికి ఎంతో మంది పొట్ట చేత పట్టుకుని వస్తారన్నారు. హైదరాబాద్‌కు వచ్చే వారు ఎక్కువగా ఇక్కడే స్థిరపడుతున్నారని, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక బడ్జెట్ చేర్పాటు చేస్తామని హామీనిచ్చారు. ఒక్క మేడ్చల్ నియోజకవర్గానికే 26వేల డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇచ్చామని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న తెల్ల రేషన్ కార్డు దారులకు సన్నబియ్యం అందిస్తామన్నారు. పింఛన్లను దశల వారీగా పెంచుతామన్నారు. మల్లారెడ్డి లాంటి సమర్థవంతమైన నేత మేడ్చల్‌కు కీలకమని, ఈ ఎన్నికల్లో మరోసారి ఆశీర్వదించాలని కోరారు. తెలంగాణ ప్రజలను కాల్చి చంపిన నాయకులకు అధికారం ఇస్తారా అని ప్రశ్నించారు. కాగా, సీఎం సభకు ఆలస్యంగా చేరుకోవడంతో పాటు చీకటి పడుతుండటంతో చాలామంది వెనుదిరిగి వెళ్లిపోయారు. కార్యక్రమంలో మంత్రి మల్లారెడ్డి, ఎమ్మెల్సీలు శంభీపూర్ రాజు, మధుసూదనాచారి, దేశపతి శ్రీనివాస్, కుర్మయ్య గారి నవీన్ కుమార్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్, మేయర్లు, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి మహేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఎన్నికల్లో
# జనసేన ఎంట్రీ

(మొదటిపేజీ తరువాయి)

అప్పట్లో జనసేన తెలిపింది. అయితే వరసగా ఎన్నికలకు దూరంగా ఉంటూ వస్తే క్యాడర్ బలహీనపడే అవకాశముందనే విషయాన్ని పార్టీ తెలంగాణ విభాగం నేతలు పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో తాజాగా హైదరాబాద్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఆ పార్టీ నేతలు, కార్యకర్తలతో ఆయన భేటీ అయ్యారు. ఎన్నికల్లో పోటీ చేస్తే ఎలా ఉంటుందనే దానిపై వారి నుంచి అభిప్రాయాలను సేకరించారు. ఆయా నియోజకవర్గాల్లో పార్టీకున్న బలంపై చర్చించారు. పోటీకి జనసైనికులు ఉత్సాహం చూపిస్తుండటంతో వారి మాటకు విలువనిస్తాననీ, ఒకట్రెండు రోజుల్లో సరైన నిర్ణయం తీసుకుంటానని పవన్ వారికి హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఆ పార్టీ రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి, తెలంగాణ శాఖ ఇన్‌ఛార్జి నేమూరి శంకర్ గౌడ్, రాష్ట్ర నాయకులు రామ్ తాళ్లూరి, హైదరాబాద్ నగర అధ్యక్షులు రాజలింగం, ప్రధాన కార్యదర్శి ఎం.దామోదర్ రెడ్డి, వివిధ నియోజక వర్గాల ఇన్‌ఛార్జిలు సమావేశంలో పాల్గొన్నారు.

**రంగంలోకి బీజేపీ**

జన సైనికుల నుంచి అభిప్రాయాలను సేకరిస్తూ పోటీపై ఒకట్రెండు రోజుల్లో నిర్ణయం తీసుకుంటానని పవన్ కళ్యాణ్ హామీ ఇవ్వడంతో రాష్ట్రంలో బీజేపీ అలర్ట్ అయింది. ఆయనతో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డితో పాటు డాక్టర్ కె.లక్ష్మణ్ భేటీ అయ్యారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో మాదిరిగానే పోటీకి దూరంగా ఉండి బీజేపీకి మద్దతివ్వాలని వారు కోరినట్టు సమాచారం. తెలంగాణలో నెలకొన్న తాజా రాజకీయ పరిస్థితులపై వారు చర్చించారు. దీనిపై పార్టీ నేతలతో చర్చించిన పవన్ ఒకట్రెండు రోజుల్లో నిర్ణయం తీసుకోనున్నట్టు వెల్లడించారు.

# జడ్జీల నియామకం బదిలీలకు రాష్ట్రపతి ఆమోదం

(మొదటిపేజీ తరువాయి)

అయ్యారు. అలాగే ఏపీ హైకోర్టు నుంచి న్యాయమూర్తులు జస్టిస్ సీ మానవేంద్రనాథ్ రారు గుజరాత్‌కు, అదనపు న్యాయమూర్తి జస్టిస్ దుప్పల వెంకట రమణ మధ్యప్రదేశ్ కు బదిలీ అయ్యారు. దీంతో పాటు హరీనాథ్ నూనెపల్లి(అడ్వకేట్), కిరణ్మయి కనపర్తి (అడ్వకేట్), సుమతి జగదం(అడ్వకేట్), న్యాపతి విజరు లు ఏపీ హైకోర్టులో అదనపు న్యాయమూర్తులుగా నియమితులయ్యారు.

# బీఆర్ఎస్‌కు భారీ షాక్..!

(మొదటిపేజీ తరువాయి)

మండలానికి చెందిన 9 మంది సర్పంచులు, ఇద్దరు ఎంపీటీసీలు, ఆరుగురు ఉప సర్పంచులు, ఐదుగురు సొసైటీ డైరెక్టర్లు, పలువురు వార్డు మెంబర్లు, పార్టీ ముఖ్య నాయకులు బుధవారం పార్టీకి రాజీనామా చేశారు. అనంతరం కాంగ్రెస్ ప్రచార కమిటీ కో-చైర్మెన్, ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మహబూబాబాద్ జిల్లా పార్టీ అధ్యక్షులు భరత్ చంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మెన్ కోరం కనకయ్య.. వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ.. నియోజకవర్గ వ్యాప్తంగా ఓవైపున బీఆర్ఎస్ అసంతృప్తుల నిరసన జరుగుతున్నా.. ఎమ్మెల్యే దంపతులు తమ వైఖరి మార్చుకోకుండా ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం వల్ల పార్టీకి తీవ్రనష్టం జరుగుతుందన్నారు. మండలంలో ఎమ్మెల్యే దంపతులు పర్యటించి దళితబంధు, గృహలక్ష్మి, డబుల్ బెడ్‌రూమ్ లాంటి పథకాలు వారం, పది రోజుల్లో మంజూరు చేస్తామని మాయ మాటలు చెబుతున్నారన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల కోసం గిరిజన, ఆదివాసీ, దళితులతో పాటు సామాన్య ప్రజలను సైతం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద పడిగాపులు కాసినా రాని పథకాలు ఎన్నికల కోడ్ అమలులో ఏ విధంగా మంజూరు చేస్తారో పాత్రికేయుల సమక్షంలో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ నాయకులు పాల్గొన్నారు.

**నేడు కాంగ్రెస్‌లో చేరనున్న రేవూరి**

ఉమ్మడి వరంగల్ జిల్లా రాజకీయాల్లో సమీకరణాలు అనూహ్యంగా మారుతున్నాయి. సీనియర్ నేతలు పార్టీలు మారుతుండటం చర్చనీయాంశంగా మారింది. జనగామ నియోజకవర్గానికి చెందిన పీసీసీ మాజీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య కాంగ్రెస్‌కు రాజీనామా చేసి సీఎం కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన విషయం తెలిసిందే. తాజాగా నర్సంపేట నియోజకవర్గానికి చెందిన బీజేపీ నేత, మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి భూపాలపల్లిలో నేడు (గురువారం) రాహుల్‌గాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు. ఇందుకు రంగం సిద్ధమైంది. కాంగ్రెస్ నేత, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇప్పటికే 'రేవూరి'తో మంతనాలు జరిపి కాంగ్రెస్‌లో చేరేలా ఆయన్ను ఒప్పించి నర్సంపేటకు బదులుగా పరకాల నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిగా రంగంలోకి దించడానికి కసరత్తు చేశారు. ఇక 'రేవూరి' అభ్యర్థిత్వం ఖరారు లాంఛనమేనని ప్రచారం జరుగుతోంది. పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ టికెట్ కోసం మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావుతోపాటు ఇనుగాల వెంకట్రాంరెడ్డి పోటీపడుతున్నారు. వీరిద్దరి మధ్య రాజకీయ వైరుధ్యాలున్నాయి. ఈ క్రమంలో 'రేవూరి'ని కాంగ్రెస్‌లో చేర్చుకొని పరకాల బరిలోకి దించడంతో బీఆర్ఎస్ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డికి చెక్‌పెట్టేలా రంగం సిద్ధం చేశారు. దాంతో ఉమ్మడి వరంగల్ రాజకీయాలు బీఆర్ఎస్, కాంగ్రెస్ నడుమ రసకందాయంలో పడ్డాయి. ఉమ్మడి వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గానికి చెందిన మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నేత రేవూరి ప్రకాశ్‌రెడ్డి గురువారం భూపాలపల్లిలో రాహుల్‌గాంధీ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరనున్నారు. 'రేవూరి' గతంలో నర్సంపేట నియోజకవర్గం నుండి రెండుసార్లు టీడీపీ నుంచి పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1994లో తొలిసారి ఎంసీపీఐ నేత ఎం. ఓంకార్‌పై విజయం సాధించిన 'రేవూరి' టీడీపీలో కీలక నేతగా మారారు. జీవో 610 సబ్ కమిటీకి చైర్మెన్‌గానూ వ్యవహరించారు. టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, రేవూరి టీడీపీలో పనిచేసిన వారే కాకుండా మాజీ మంత్రి తుమ్మల ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన నేపథ్యంలో 'రేవూరి'ని కాంగ్రెస్‌లో చేరేలా ఒప్పించారు. అంతేకాదు, ఏకంగా పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా రేవూరి ప్రకాశ్‌రెడ్డిని రంగంలోకి దించనున్నట్టు తెలుస్తోంది. ఈ మేరకు 'రేవూరి'కి పార్టీ హామీనిచ్చినట్టు సమాచారం. పరకాలలో కాంగ్రెస్ టికెట్ కోసం ఒకవైపు మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు పట్టుబడుతుండగా, మరోవైపు నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా వ్యవహరిస్తున్న ఇనుగాల వెంకట్రాంరెడ్డి టికెట్ కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఇదిలా ఉండగా వరంగల్ తూర్పు నియోజకవర్గం నుంచి కొండా మురళీ సతీమణి మాజీ మంత్రి కొండా సురేఖకు పార్టీ టికెట్ ఇవ్వనున్నారు.

కాగా, పరకాల బీఆర్ఎస్ అభ్యర్థిని ఎదుర్కొనడానికి 'ఇనుగాల' సామర్థ్యం సరిపోదన్న భావనలో పార్టీలో చర్చ జరుగుతున్న క్రమంలో 'రేవూరి' కాంగ్రెస్‌లో చేరడంతో పరకాలలో అభ్యర్థి సమస్య పరిష్కారమైనట్టుగా పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. 'రేవూరి' స్వగ్రామం దుగ్గొండి మండలంలోని కేశవాపూర్. పరకాల నియోజకవర్గంలోని ఆత్మకూరు మండలం సరిహద్దులోనే ఈ గ్రామం ఉంటుంది. ఆత్మకూరు మండలంలో పలు గ్రామాల్లో 'రేవూరి' బంధువర్గముంది. అంతేకాకుండా గతంలో టీడీపీలో పనిచేసిన నేతలతో 'రేవూరి'కి సన్నిహిత సంబంధాలున్నాయి. ఇది 'రేవూరి'కి లాభిస్తుందని కాంగ్రెస్ పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.

## సంపాదకీయం

### వ్యవసాయర రిపోతుందా...

దేశంలో ఎక్కువ మంది వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్నారు?ఇలాంటి వ్యవసాయ రంగాన్ని రైతులకు లాభసాటిగా మార్చేందుకు కేంద్రప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుంది..రైతులకు అవసరమైన సదుపాయాలు కల్పించడంతో పాటు విత్తనాలు,ఎరువులు అన్నీ కూడా ప్రభుత్వమే నేరుగా రైతులకు అందించేలా చర్యలు తీసుకుంటుంది.ఈ క్రాపింగ్ నుంచి పండించిన పంటలు అమ్ముకునే వరకూ ఆర్బీకేల ద్వారా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోంది ప్రభుత్వం..వ్యవసాయ వ్యవస్థను నిర్మించడం కోసం సహజ వ్యవసాయాన్ని ఎక్కువగా పాటించడం ప్రధాన మార్గం అని ఆగ్రో ఎకో 2050 నివేదిక పేర్కొంది.సహజ,ప్రకృతి వ్యవసాయం ద్వారా స్థిరమైన వ్యవసాయ వ్యవస్థనున నిర్మించవచ్చని వెల్లడించింది. ఆంధ్రప్రదేశ్‌లో రైతుసాధికార సంస్థ, ఫ్రెంచ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ సెంటర్ ఫర్ ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్, మరియు యునైటెడ్ నేషన్స్ యొక్క ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ కలిసి ఈ నివేదికను రూపొందించాయి.సహజ వ్యవసాయం,ఆగ్రో ఎకాలజీ,పారిశ్రామిక వ్యవసాయం పై అధ్యయనం చేసిన తర్వాత రాబోయే రోజుల్లో ఎలాంటి వ్యవసాయానికి ప్రాధాన్యత ఇవ్వాలనే దానిపై ఈ నివేదికలో స్పష్టంగా పేర్కొన్నారు..

ముఖ్యంగా జనాభా పెరుగుదల, వ్యవసాయ ఉత్పత్తుల అవసరం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని 2050 వరకూ అవసరమైన వాటిపై నివేదిక ఇచ్చింది?వ్యవసాయం ద్వారా రాష్ట్రఆనికి స్థిరమైన భవిష్యత్తు మార్గాన్ని ఇచ్చేలా ఆగ్రోఎకో 2050లో పేర్కొన్నారు.రైతులకు మద్దతు ధర ఖచ్చితంగా వచ్చేలా చర్యలు తీసుకోవాలని పదేపదే అధికారులను ఆదేశిస్తున్నారు? పర్యావరణ అనుకూలంగా ఉండే సహజసిద్ద వ్యవసాయానికి కూడా అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది ప్రభుత్వం?రైతులకు తక్కువ పెట్టుబడితో పర్యావరణ హితంగా ఉండేలా నేచరల్ ఫార్మింగ్ ను ప్రోత్సహిస్తుంది?ఇక రాష్ట్ర సుస్థిర అభివృద్ధికి రాబోయే రోజుల్లో మరింత వృద్ధి రేటు పెరిగేందుకు ప్రకృతి వ్యవసాయం ఉపయోగపడుతుందని తాజాగా వెల్లడించింది..

దీనికి సంబంధించి రాష్ట్రంలో వ్యవసాయ రంగంపై రైతు సాధికార సమితి పలు అంతర్జాతీయ సంస్థలతో కలిసి ఓ నివేదికను సిద్ధం చేసింది.ఆగ్రో ఎకో 2050 నివేదిక ద్వారా రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయం- ప్రయోజనాలను వివరించింది.2050లో 60 మిలియన్ల జనాభాను చేరుకుంటుందని అంచనా వేసారు? అయితే పెరుగుతున్న జనాభాకు తగ్గట్లుగా ఆహారం,ఉపాధి మరియు ఆర్థిక వృద్ధికి పెరుగుతున్నడిమాండ్‌లను తీర్చడానికి ప్రస్తుతం ఉన్న వ్యవసాయ వ్యవస్థలను పునఃపరిశీలించవలసి ఉంటుందని నివేదికలో పేర్కొన్నారు. అటు పారిశ్రామిక వ్యవసాయం విషయంలో, సింథటిక్ రసాయనాలపై ఆధారపడిన సాంప్రదాయిక విధానం కూడా సగానికి తగ్గించబడింది,2019 నుండి 2050 వరకు వ్యవసాయం మరియు అనుబంధ కార్యకలాపాల ఉంలో 6 శాతం వార్షిక వృద్ధిని సాధించగలదని అంచనా వేసారు.. వ్యవసాయ శాస్త్రం ద్వారా ఆర్థిక రంగం ఆశాజనకంగా ఉందని అధ్యయనం పేర్కొంది.రైతులకు ఆదాయం గణనీయంగా ఉండటంతో పాటు రైతు అభివృద్ధి కి దారి తీస్తుందని పేర్కొంది..అయితే వ్యవసాయంలో ఎదుర్కొటున్న ప్రధాన సవాళ్లలో స్థిరమైన భూ వినియోగం ఒకటని నివేదిక లో పేర్కొన్నారు..సహజ వ్యవసాయం ద్వారా బీడు మరియు బంజరు భూముల పునరుత్పత్తి ఉంటుందని పేర్కొన్నారు..2050 నాటికి సాగు విస్తీర్ణాన్ని 8 మిలియన్ హెక్టార్లకు పైగా పెంచుతుందని పేర్కొన్నారు?వాతావరణ మార్పులను తగ్గించడానికి నేల సేంద్రీయ కార్బన్నేల ఆరోగ్యం మరియు వ్యవసాయ-జీవవైవిధ్యాన్ని సహజ వ్యవసాయం ప్రోత్సహిస్తుందని ఆగ్రోఎకో 2050 లో పొందుపరిచారు..ఈ నివేదికకు సంబంధించిన అధ్యయన ఫలితాలపై కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖతో రైతు సాధికార సంస్థ చర్చించింది.సహజ,ప్రకృతి వ్యవసాయం ద్వారా ఒక హెక్టారుకు మొక్కల ఆహార కేలరీల మొత్తం దిగుబడి 2019లో 31వేల కిలో కేలరీలు ఉంటే 2050 నాటికి 36వేల కిలో కేలరీలకు పెరుగుతుందని అంచనా వేసింది.

# కాంగ్రెస్ పార్టీలో డబ్బున్న వారికే టికెట్లు

**ఓదెల జడ్పీటిసి సభ్యుడు గంట రాములు**



**పెద్దపల్లి -ప్రభాతసూర్యుడు :** కాంగ్రెస్ పార్టీలో డబ్బున్న వారికే టికెట్లు కేటాయిస్తారని ఓదెల జడ్పీటిసి సభ్యుడు గంట రాములు సంచలన ఆరోపణలు చేశారు. జిల్లా కేంద్రంలోని ఎస్ ఎస్ గార్డెన్ ఆవరణలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ తీరుపై తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ పార్టీలో బీసీ ఎస్సీలను బానిసలు గా చూస్తున్నారని, టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డికి బీసీలపై చిన్న చూపు ఎందుకని ప్రశ్నించారు. అగ్రవర్ణాలైన రెడ్డి, వెలమ, కమ్మలాంటి డబ్బున్న వారికే టికెట్లు- ఇచ్చి బీసీలను అవమానించార న్నారు. కాంగ్రెస్ ప్రకటించిన అభ్యర్థుల జాబితా లోని 55 మందిలో ఏడుగురు వెలమ సామాజిక వర్గానికి చెందినవారే ఉన్నారన్నారు. కాంగ్రెస్ పార్టీలో 45 ఏళ్లపాటు సేవలందించి పీసీసీ చీఫ్‌గా, మంత్రిగా సేవలందించిన బీసీ వర్గానికి చెందిన పొన్నాల లక్ష్మయ్యను బూతులు తిట్టి వెళ్లగొట్టడం అన్యాయమన్నారు. కానీ అదే పార్టీలో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నాగం జనార్దన్ రెడ్డిని బతిమిలాడుకోవడం సిగ్గు చేటన్నారు. అలాగే పెద్దపల్లి పార్లమెంట్, నియోజకవర్గంలో రెండు వెలమ, ఒకటి బ్రాహ్మణ, మరొకటి వలస వచ్చిన బీసీ నాయకుడికి టికెట్లు ఇచ్చారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ టికెట్ల పంపిణీ ద్వారా స్థానిక బీసీలకు తీరని అన్యాయం చేశారని, దీనికి ఏం సమాధానం చెబుతారని నిలదీశారు. టికెట్ల పంపిణీలో కర్ణాటక ఫార్ములాను అనుసరిస్తామని చెప్పిన నేతలు ప్రస్తుత టికెట్ల పంపిణీలో జరిగిన వ్యవహారంపై ఎలా స్పందిస్తారో వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. బీసీ ఓట్లను కొల్లగొట్టేందు కు బీసీలకు టికెట్లు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ మాయమాటలు చెబుతుందని, నిజంగా చెప్పాలంటే బీసీల పట్ల కాంగ్రెస్ అసలు చిత్తశుద్ధి లేదన్నారు. రాహుల్ గాంధీతో రైస్ మిల్లర్లతో సమావేశం ఏర్పాటు చేయడం వల్ల అంతర్యం ఏమిటో అర్ధం కావడం లేదని, దీనిని బట్టి మిల్లర్ల నుంచి ఎవరు డబ్బులు దోచుకుంటున్నారో అర్ధమవుతుందన్నారు. తాను జడ్పీటీసీగా ప్రాతినిధ్యం వహిస్తున్న ఓదెల మండలంలో పార్టీ కార్యక్రమాలు నిర్వహించినప్పుడు తన ప్రమేయం లేకుండా ఎలా కార్యక్రమాలు నిర్వహిస్తారని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం వైఖరికి నిరసనగా తన భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తానని స్పష్టం చేశారు. పార్టీ పెద్దలు సత్యనారాయణ రెడ్డి, వేముల రామ్మూర్తిలతో కలిసి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి భవిష్యత్తు పై నిర్ణయం తెలియజేస్తానన్నారు.

# నిత్యం వేధించే భర్తతో తాను కాపురం చేయలేను

**- తల్లిదండ్రులకు మొర పెట్టుకున్న కూతురు**
**మేళతాళాల నడుమ ఊరేగింపుగా పుట్టింటికి తీసుకొచ్చిన తండ్రి**



**రాంచి - ప్రభాతసూర్యుడు :** అత్తవారింట్లో తాను ఉండలేనని, భర్త వేధింపులు భరించలేకపోతున్నానని ఓ కుమార్తె తన తల్లిదండ్రులకు చెప్పింది. నిత్యం వేధించే భర్తతో తాను కాపురం చేయలేనని మొర పెట్టుకుంది. కానీ తల్లిదండ్రులు ఆమెకు నచ్చజెప్పారు. కాపురం అన్న తర్వాత చిన్నచిన్న గొడవలు ఉంటాయని, కొన్నాళ్లు సర్దుకుపోతే సమస్యలు అవే తీరిపోతాయని సముదాయించారు. కానీ అదే అలుసుగా తీసుకున్న భర్త తన తీరు మార్చుకోక పోగా ఆమెను ఇంకా ఎక్కువగా వేధించడం మొదలు పెట్టాడు. కుమార్తె ద్వారా విషయం తెలుసుకున్న ఆ తండ్రి మనసు విరిగిపోయింది.వేధించే భర్తతో కాపురం చేయించడం కంటే తన కుమార్తెకు విడాకులు ఇప్పించడమే మేలని నిర్ణయించుకున్నాడు. అనుకున్నదే తడవుగా తన బిడ్డ మెట్టినింటికి బంధుమిత్రులతో వెళ్లాడు. ఆమెను మేళతాళాల నడుమ బాణసంచా కాల్చుతూ ఊరేగింపుగా పుట్టింటికి తీసుకొచ్చాడు. జార్ఖండ్ రాష్ట్రంలోని రాంచీ నగరంలో ఈ వింత ఘటన చోటుచేసుకుంది. ఈ నెల 15న జరిగిన ఈ ఊరేగింపునకు సంబంధించిన వీడియోను ఆ తండ్రి సోషల్ మీడియాలో పోస్టు చేయడంతో వైరల్ అయ్యింది.వివరాల్లోకి వెళ్తే.. రాంచి సిటీకి చెందిన నివసించే ప్రేమ్ గుప్తా అనే వ్యక్తి 2022 ఏప్రిల్‌లో తన కుమార్తె సాక్షి గుప్తాను సచిన్ కుమార్ అనే వ్యక్తికి ఇచ్చి ఘనంగా వివాహం జరిపించాడు. అయితే ఆ తర్వాత కొన్ని రోజులకే సచిన్ నుంచి తన కుమార్తెకు వేధింపులు షూరూ అయ్యాయి. అంతేగాక సచిన్‌కు అంతకు ముందే మరో వివాహం అయినట్లు తెలిసింది. అయినప్పటికీ తల్లిదండ్రుల సూచనతో సాక్షి గుప్తా అతడితో కాపురం చేస్తున్నది. కానీ, వేధింపులు ఎక్కువ అయ్యేసరికి సచిన్‌తో కలసి ఉండటం సాధ్యం కాదని నిర్ణయిం చుకుంది.అదే విషయం తల్లిదండ్రులకు చెప్పింది.సాక్షి గుప్తా నిర్ణయాన్ని ఆమె తండ్రి, ఆమె కుటుంబ సభ్యులు స్వాగతించారు. ఆమెను ఇంటికి తీసుకొచ్చేందుకు ఘనంగా ఏర్పాట్లు చేశారు. మేళతాళాల నడుమ టపాసులు కాలుస్తూ ఆమెను పుట్టింటికి తీసుకొచ్చారు. కుమార్తెలు ఎంతో విలువైన వారని, అత్తింట్లో వారికి ఇబ్బందులు ఎదురైతే పుట్టింటి వారు అండగా ఉండాలని, గౌరవంగా చూసుకోవాలని ప్రేమ్ గుప్తా సూచించారు. మరోవైపు సచిన్‌తో విడాకుల కోసం న్యాయస్థానంలో కేసు వేశారు.

## తెలంగాణ చాలా

### జాగరూకతతో వ్యవహరించే సమాజం

**- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**



**బోధన్ - ప్రభాతసూర్యుడు :**

తెలంగాణ చాలా జాగరూకతతో వ్యవహరించే సమాజమని, ఈ చైతన్యం కలిగిన ప్రజలు అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు..బోధన్‌లో నిర్వహించిన కార్యకర్తల సమావేశం అనంతరం ఆమె విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. ఎన్నికల వచ్చినప్పుడు వచ్చి కాంగ్రెస్ నేతలు ఏదో నాలుగు ముచ్చట్లు చెప్పి దానితో నాలుగు ఓట్లు వస్తాయని అనాలోచితమైన చర్య అని విమర్శించారు.నిజామాబాద్ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ ఎంత బలంగా ఉందంటే? ఎక్కడెక్కడి నాయకులు ఇక్కడికి వస్తున్న దాన్నిబట్టి చూస్తే అర్థమవుతుంది. మొన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వచ్చారని, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వస్తున్నారని, వచ్చే వారందరికీ స్వాగతం తెలిపారు. వచ్చే వారందరికీ స్వాగతం చెబుతున్నాం. వచ్చి మీరు ఏం చెప్తారో చెప్పండి. టూరిస్టులు వచ్చి చూడండి? నిజామాబాద్ మొత్తం తిరగండి. నిజామాబాద్ లో పచ్చబడ్డ పొలాలను చూడండి. మంచిగైన కాలువలను చూడండి. నిండుకుండలా ఉన్న ఎస్సారెస్పీని చూడండి. అన్నీ చూసి వెళ్లిపోండి కానీ ఇక్కడ ఉన్న సుహృద్భావ వాతావరణం చెడగొట్టకండి అని సూచించారు.

## టికెట్ రానివారి ఆవేదన నాకు తెలుసు

**రేవంత్ రెడ్డి**

**మేడ్చల్ -ప్రభాతసూర్యుడు :** సుధీర్ రెడ్డి గొప్ప నిర్ణయం తీసుకున్నారు. అయనను మనస్ఫూర్తిగా కాంగ్రెస్ లోకి ఆహ్వానిస్తున్నానని టీపీసీసీ ఛీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. నన్ను గల్లీ నుంచి ఢిల్లీకి పంపించడంలో నియోజకవర్గ ప్రజల శ్రమ ఉంది. పాలు అమ్ముకునే వాడొకడు.. సీట్లు అమ్ముకునేవాడొకడు. మామ, అల్లుళ్లకు బుద్ధి చెప్పి నన్ను ఎంపీగా గెలిపించారు. ఇక్కడి ప్రజలకు, ఈ ప్రాంతానికి నేను ఎంతో రుణపడి ఉన్నానని అన్నారు. పార్లమెంటు పరిధిలోని 7 అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలి. జవహర్ నగర్ డంప్ యార్డు నుంచి విముక్తి కల్పించే బాధ్యత మాది. అంతర్జాతీయ ఐటీ కంపెనీలు తీసుకొచ్చి ఈ ప్రాంతాన్ని ఐటీ హబ్ గా మారుస్తాం. మెట్రో రైలును ఈ ప్రాంతానికి పొడగించే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత సుధీర్ రెడ్డి రాజకీయంగా సముచిత గౌరవం కల్పిస్తాం. టికెట్ రానివారి ఆవేదనను నేను అర్థం చేసుకోగలను. ఎవరిపై మాకు ద్వేషం లేదు. అందరినీ కలుపుకుని పనిచేయాలి. ముందున్న లక్ష్యాన్ని చూడండి.. కార్యకర్తల కష్టాలు చూడండి. కాంగ్రెస్ ను గెలిపించండని అన్నారు.

## ఆకుల లలితను ఆహ్వానించిన వైతెపా నేత

**నిజామాబాద్ -ప్రభాతసూర్యుడు :** నిజామాబాద్ జిల్లా సీనియర్ నాయకురాలు మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత గారితో వైఎస్సార్ తెలంగాణ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి నీలం రమేష్ చర్చలు జరిపారు. పార్టీలో చేరాలని ఆకుల లలితను ని ఆహ్వా ఓనించారు. వైతె పార్టీ ఆహ్వానాన్ని ఆకుల లలిత స్వాగతించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డితో ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. పార్టీలో చేరే అంశంపై త్వరలో తమ నిర్ణయాన్ని ప్రకటిస్తామని ఆకుల లలిత తెలిపారు

## కోట్ల రూపాయల పట్టు చీరలు స్వాధీనం

**మేడ్చల్ -ప్రభాతసూర్యుడు :**

బాచుపల్లి పియస్ పరిధిలోని ప్రగతినగర్ లో పంచవటి అపార్ట్మెంట్ పై పోలీసులు దాడి చేసారు. కోట్ల రుపాయలు విలువచేసే పట్టుచీరలను రెండు లారీలతో అపార్ట్మెంట్ లో డంప్ చేస్తున్న సమయంలో పోలీసులుపట్టుకున్నారు. వరంగల్ కాశంపుల్లయ్య , మాంగల్య షాపింగ్ మాల్స్ నుండి మాల్ కొన్నట్టు యాజమాని పోలీసులకు చెప్పాడు. పట్టుచీరల లోడ్ లతో ఉన్న 2లారీలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కి తరలించారు.

## 130 కోట్లకు చేరిన సోమ్ము

**హైదరాబాద్ -ప్రభాతసూర్యుడు :**

తెలంగాణ వ్యాప్తంగా తనిఖీల్లో 130 కోట్ల నగలు, నగదును సీజ్ చేశారు పోలీసులు. గుట్టలుగుట్టలుగా పట్టుబడుతున్న డబ్బును చూసి అధికారులు సైతం అశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఇన్నాళ్లు దాగిన బ్లాక్ మనీ సొమ్ము.. ఇప్పుడు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయ్. చెక్ పోస్టుల వద్ద నోట్ల కట్టలు గుట్టలుగా బయటకొస్తున్నాయి.తెలంగాణ దంగల్‌లో మనీ, మందు పంపిణీపై ఈసీ నిఘా పెంచింది. ఈసీ ఆదేశాలతో రాష్ట్ర వ్యాప్తంగా తనిఖీలు ముమ్మరమయ్యాయి. టచ్ చేస్తే క్యాష్ కోట్లలో పట్టుబడుతోంది. నగదుతో పాటు ఈసారి నగలు జిగేల్మన్నాయి. మియాపూర్‌లో ఓ కారులో 17 కేజీల బంగారం..17కేజీల వెండిని స్వాధీనం చేసుకున్నారు పోలీసులు. ఇక కవాడీగూడలో 2 కోట్ల 9 లక్షల క్యాష్ పట్టుపడింది. తనిఖీల్లో క్యాష్ కన్నా గోల్డ్ ఎక్కువగా తళుక్కుమంటోంది. ఇప్పటి వరకు దాదాపు 56 కోట్ల నగదు పట్టుపడింది. అందుకు దీటుగా దగ్గర దగ్గర 39కోట్ల విలువైన నగలను సోదాల్లో సీజ్ చేశారు అధికారులు. పట్టుబడిన బంగారం జువెలర్స్ షాప్‌లకు సంబంధించిందని గుర్తించారు. ఐతే రశీదులు,సరైన వివరాలు చెప్పకపోవడంతో పట్టుబడిన బంగారు నగల్ని స్వాధీనం చేసుకున్నారు. ఎన్నికల కోడ్ అమల్లో వుందని తెలిసినా కూడా లెక్కా పత్రాల్లేకుండా ఎక్కువ మొత్తంలో నగదు, నగదు బట్వాడా చేయడం సరికాదన్నారు. సరైన వివరాలు చెప్పకపోవడం వల్లే ఆ సొత్తును సీజ్ చేయాల్సి వచ్చిందన్నారు పోలీసులుఇప్పటి వరకు తనిఖీల్లో 130 కోట్ల విలువైన నగలు, నగదు స్వాధీనం చేసుకున్నట్టు ప్రకటించారు పోలీసులు. 72 కేజీల బంగారం..422 కిలోల వెండితో పాటు ఖరీదైన 42 డైమండ్లను స్వాధీనం చేసుకున్నారు. క్యాష్, గోల్డ్‌తో పాటు 2 కోట్ల 60 లక్షల విలువ చేసే మద్యాన్ని కూడా చేశామన్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన వారంలోనే 100 కోట్లకు పైగా సొత్తు దొరకడం తీవ్ర కలకాలంరేపుతుంది . ఇటు హైదరాబాద్ సహా జిల్లాల వారీగా తనిఖీలను ముమ్మరం చేశారు అధికారులు. ఎక్కడికక్కడ చెక్ పోస్టులను ఏర్పాటు చేసి ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా సోదా చేస్తున్నారు. మరోవైపు మనీ, మద్యం పంపిణీపై పొలిటికల్ సవాళ్లు- ప్రతిసవాళ్ల మోత మోగుతోంది. తెలంగాణ ఎన్నికల సంఘం నిర్వహించిన ఆల్ పార్టీ మీటింగ్‌లో పలువురు ఇదే అంశంపై ప్రధానంగా ఫిర్యాదు చేశారు. ఈసీ ఆదేశాలతో ఈసారైనా ప్రలోభాల పర్వానికి కళ్లెం పడుతుందా?లేదంటే మనీ, మద్యం ప్రవాహం మరింత కట్టలు తెగుతుందా?

# ఉపాధ్యాయ,మేధావి వర్గాల మద్దతు మహిపాల్ రెడ్డికే

**- నియోజకవర్గంలో గూడెం చేసిన అభివృద్ధే గెలుపుకు సోపానం**
**- ఉపాధ్యాయ,మేధావుల సంఘాల నాయకుడు న్యాయవాది డా.సర్ధన కిషన్**



పటాన్ చెరు - ప్రభాతసూర్యుడు : రాబోవు అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నుండి మూడవ సారి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న గూడెం మహిపాల్ రెడ్డికే తమ మద్దతు ఉంటుందని ఉపాధ్యాయ,మేధావుల సంఘాల నాయకుడు న్యాయవాది డాక్టర్ సర్ధన కిషన్ తెలిపాడు. బుధవారం ప్రభాత సూర్యుడు దినపత్రిక ప్రత్యేక ప్రతినిధితో డాక్టర్ సర్ధన కిషన్ మాట్లాడుతూ..గత రెండు పర్యాయాలు పటాన్చెరువు నియోజకవర్గాన్ని శరవేగంతో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకపోయిన గూడెం మహిపాల్ రెడ్డిని మరొక్కసారి గెలిపించాల్సిన బాధ్యత అందరిపై ఉందని. బిఫామ్‌ను మహిపాల్ రెడ్డికి ఇచ్చిన సందర్భంగా తోటి ఉపాధ్యాయ,మేధావుల సంఘం నాయకుల,సభ్యుల తరఫున మహిపాల్ రెడ్డిని కలిసి తమ మద్దతు గూడెంకే ఉంటుందని, రానున్న ఎన్నికల్లో మహిపాల్ రెడ్డి పటాన్చెరు నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీతో గెలవడం ఖాయం అని సర్ధన కిషన్ స్పష్టం చేశారు. మరో సారి ఎమ్మెల్యే అభ్యర్థిగా గూడెం మహిపాల్ రెడ్డికి టికెట్ కేటాయించనందుకు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల పాఠశాలల పై ప్రత్యేక దృష్టి పెట్టి విద్య అభివృద్ధికి ఎంతగానో సేవలు అందించారని తెలిపారు. నియోజకవర్గ కేంద్రమైన పటాన్చెరు పట్టణంలో డిగ్రీ కాలేజీ తో పాటు మహిళల కాలేజీని కూడా ఏర్పాటు చేయడం హర్షణీయమని తెలిపారు. అంతేకాకుండా పారిశ్రామిక ప్రాంతమైన ఈ ప్రాంతంలో ఐటిఐ కళాశాలను ఏర్పాటు చేసి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించారని అన్నారు. ఎన్నో ఏండ్లుగా వివాదంలో ఉన్న మార్కెట్ యార్డ్ స్థలాన్ని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి పరిషారం దిశగా కృషి చేసి పెద్ద కూరగాయల మార్కెట్ ప్రాంగణాన్ని ప్రజలకు అందుబాటులో తేవడం హర్షించదగ్గ విషయమని అన్నారు. గత పది సంవత్సరాలుగా మంత్రి హరీష్ రావుతో కలగొలుపుగా ఉంటూ అధిక నిధులు మంజూరు చేయించి కొత్తగా ఏర్పడ్డ మున్సిపాలిటీలను సైతం అభివృద్ధి చేసిన ఘనత మహిపాల్ రెడ్డికే దక్కుతుందని సర్ధన కిషన్ కొనియాడారు. పటాన్చెరువు పట్టణానికి సబ్ రిజిస్టార్ కార్యాలయం, మున్సిఫ్ కోర్టును, గ్రామీణ వ్యవసాయ బ్యాంకును ఏర్పాటు చేయడం వల్ల ప్రజలకు ఎంతో మేలు జరిగిందని అన్నారు. ముఖ్యంగా చెప్పుకోవాల్సింది మతసామరస్యాన్ని కాపాడటంలో మహిపాల్ రెడ్డికి ఎవరు చాటిరారని, ఉద్యోగరీత్యా, ఉపాధి రీత్యా, ఇతర రాష్ట్రాల నుండి వచ్చి స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్న కుటుంబాలకు ఎటువంటి అభద్రతాభావం లేకుండా అండగా ఉంటూ ఆయా కుటుంబాలకు భరోసా ఇస్తున్న మహిపాల్ రెడ్డి గెలుపు ప్రాంత అభివృద్ధికి నాంది అని భావించి, తమ ఉపాధ్యాయ,మేధావి సంఘాలు గూడెం మహిపాల్ రెడ్డి గెలుపుకు గట్టిగా కృషి చేస్తామని ఏకీభవించామని తెలిపారు. మేధావి వర్గాలతోపాటు , నియోజకవర్గ ప్రజలు కూడా మహిపాల్ రెడ్డి గెలుపుకు అండగ ఉండి, గూడెం మహిపాల్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో పటాన్చెరువు నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలిపించాలని డాక్టర్ సర్దన కిషన్ పిలుపునిచ్చారు.

# చరిష్మా కలిగిన నాయకుడు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**- మాజీ ఎంపీటీసీ గడ్డం యాదయ్య**



పటాన్ చెరు - ప్రభాత సూర్యుడు :
మూడవ సారి భారీ మెజారిటీతో గెలుపొందే నాయకుడు మా ఎమ్మెల్య్ గూడెం మహిపాల్ రెడ్డినే అని ముత్తంగి మాజి ఎంపీటీసీ, బిఆర్ఎస్ ఎస్సి సెల్ నాయకులు గడ్డం యాదయ్య అన్నారు. పటాన్చెరు నియోజకవర్గం బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా మూడోసారి పోటీ చేయాలని నిర్ణయించి, బి ఫామ్ ను గూడెం మహిపాల్ రెడ్డికి అందచేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కు బి ఆర్ ఎస్ మాదిగ వింగ్ నాయకుడు, ముత్తంగి మాజీ ఎం పీ టీ సీ గడ్డ యాదయ్య ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభాత సూర్యుడు ప్రతినిధితో మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో గూడెం మహిపాల్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సంపండ వర్గాలను కోరారు. మహిపాల్ రెడ్డి గెలుపును ఏ శక్తి ఆపలేదని అన్నారు. అందరికీ అందుబాటులో ఉండే గూడెం ను నియోజకవర్గ ప్రజలు గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా గూడెం మహిపాల్ రెడ్డి చేసిన సేవలను గుర్తించి మహిపాల్ రెడ్డి కారు గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని కోరారు.
మెట్రో రైల్ ను మియాపూర్ నుంచి ఇస్నాపూర్ వరకు పొడిగించే కీలక నిర్ణయంలో గూడెం పాత్రను గుర్తించి, మంత్రి మండలి స్వాగతించి మెట్రోను మియాపూర్ నుండి ఇస్నాపూర్ వరకు పొడిగించే నిర్ణయాన్ని, రాష్ట్ర మంత్రిమండలిలో తీసుకున్న ఏకగ్రీవ నిర్ణయంతో మహిపాల్ రెడ్డి సేవలను అర్థం చేసుకోవచ్చని అన్నారు. మినీ భారత్ అయిన పటాన్చెరు నియోజకవర్గాన్ని శాంతి భద్రతలను కాపాడడంలో మహిపాల్ రెడ్డి పాత్రను గుర్తించి కారు గుర్తుపై ఓటు వేసి మహిపాల్ రెడ్డిని గెలిపించాలని కోరారు. అందరికీ అందుబాటులో ఉండే గూడెం మహిపాల్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. బి ఫారం ను అందజేసినందుకు ముఖ్యమంత్రికి బి ఆర్ ఎస్ మాదిగ వింగ్ నాయకుడు మాజీ ఎంపీటీసీ గడ్డ యాదయ్య ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# పోటీ చేసేందుకే ధైర్యం లేదు

కరీంనగర్ -ప్రభాతసూర్యుడు :
మలాకర్ అన్నపై పోటీ చేసేందుకు అందరూ జంకుతున్నారని మంత్రి అన్నారు. కాంగ్రెస్ వాళ్లు హుస్నాబాద్ పారిపోయారు.. బీజేపీ వాళ్ళు పోటీకి వెన్క ముందాడుతున్నారంటూ మంత్రి తెలిపారు. గంగుల మీద పోటీ అంటే పోచమ్మ గుడి ముందు పొట్టేలు కట్టేసినట్టే అంటూ కేటీఆర్ అన్నారు. కరీంనగర్ జిల్లాలో బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభ మంత్రి మంత్రి మాట్లాడుతూ.. మరోసారి తెలంగాణలో కేసీఆర్ కి అవకాశం ఇవ్వాలని కోరారు. కొట్లాడి తెచ్చుకున్న తెల ంగాణలో ఈ పదేళ్ళలో ఎన్ని మార్పులు వచ్చాయన్నారు. మానేరు నీళ్లకోసం జరిగిన కొట్లాటలు ఇంక కళ్లముందే ఉన్నాయని తెలిపారు.నేడు ఆపరిస్థితి మారింది.. కాళేశ్వరంతో కరీంనగర్ జిల్లా అంత సజీవ జలధారగా మారిందన్నారు. అభివృద్ధికి తోడు సంక్షేమం దీటుగా సాగుతుందని తెలిపారు. కమలాకర్ నాయ కత్వంలో బీసీ సంక్షేమం అద్భుతమైన ప్రగతి సాధిం చామన్నారు. చదువుకునేందుకు గురుకులాలు, విదేశాలకు పోయేవాళ్ళకి కూడా అండగా ఉన్నామన్నారు. హిందూ ముస్లింల మధ్య కొట్లాటలు పెట్టె సన్నాసులు కరీంనగర్ లో ఉన్నారని తెలిపారు. కమలాకర్ చేతిలో చావు దెబ్బ తిని దొంగ ఏడ్పుతో ఎంపీ అయ్యాడంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎంపీ అయ్యాక కరీంనగర్ కి ఏం చేశారు? ఓ బడి తేలేదు? కనీసం గుడి అయినా తేలేదు.. అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.మోడీ దేవుడన్న అంటున్న బండి సంజయ్ చెప్పాలి గ్యాస్ ధర ఎంత పెరిగిందో? అంటూ ప్రశ్నించారు. కేసీఆర్ అందరి నాయకుడు.. హిందూ ముస్లిం అందరికి నేత అన్నారు. కేసీఆర్ గొప్ప హిందువు? యాగాలు యజ్ఞాలు చేశారని, నిజమైన హిందువు ఎవర్ని తిట్టడని అన్నారు. ఇక్కడ ఎంపీ మసీదులు తవ్వుదాం అంటాడు? బొందల గడ్డలు తవ్వడానికా ఎంపీ అయింది సంజయ్ అంటూ మండిపడ్డారు. పునాదులు తవ్వండి.. అభివృద్ధి కోసం పునాదులు వేయండని అన్నారు. చావు నోట్లో తలపెట్టిన కేసీఆర్ ఒకవైపు? తెలంగాణ కోసం రాజీనామా చేయకుండా పారిపోయిన బీజేపీ కిషన్ రెడ్డి, ఓటుకు నోటు దొంగ థర్డ్ క్లాస్ క్రిమినల్ రేవంత్ రెడ్డి ఉన్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ బీమా పథకం తెస్తున్నాం.. అధికారం ఇవ్వండి.. ఆర్నెళ్లలో అమలు చేస్తామన్నారు. కమలాకర్, కేసీఆర్ కి చెప్పినట్టు? రాష్ట్రంలో సన్నబియ్యం పథకం అమలు చేయబో తున్నామన్నారు. 15 లక్షల పరిమితితో కేసీఆర్ ఆరోగ్య రక్ష ఇస్తామన్నారు. ప్రవళిక అనే అమ్మాయి చనిపోతే కొందరు చిల్లర రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. వారి కుటుంభం నా దగ్గరకు వచ్చారు.. వారి అమ్మాయిని వేధించారని చెప్పారని తెలిపారు. వారికి న్యాయం చేస్తాం.. ఆ అమ్మాయి తమ్మునికి ఉద్యోగం ఇస్తామని చెప్పామని మంత్రి క్లారిటీ ఇచ్చారు. రాహుల్ వస్తాడు.. ప్రియాంక వస్తుంది.. మోసపోకండి? కార్ గుర్తుకు ఓటేసి కేసీఆర్ ని దీవించండి అని మంత్రి కేటీఆర్ అన్నారు.

### ఎన్నికల కమీషనర్ ఆదేశాల మేరకు
# నోడల్ అధికారులు విధులు నిర్వహించాలి


**-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ యాష్మిన్ భాషా**

జగిత్యాల - ప్రభాతసూర్యుడు: ఎన్నికల కమీషనర్ ఆదేశాల మేరకు నోడల్ అధికారులు విధులు నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ యాష్మిన్ భాషా అన్నారు.మంగళవారం రాత్రి ఐడీవోసీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లతో కలిసి ఎన్నికల నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,నవంబర్ 30 న జరుగనున్న శాసన సభ ఎన్నికల దృష్ట్యా జిల్లాలోని కోరుట్ల,జగిత్యాల, ధర్మపురి



నియోజక వర్గాలలో అన్ని ఏర్పాట్లు నిర్ణీత సమయం లోగా పూర్తి చేయాలని అన్నారు.సి -విజిల్,సువిధ,వంటి వాటి పై విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. పోలింగ్ సిబ్బందికి శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని , అవసరమైన సామాగ్రి ముందస్తుగా సమకూర్చలన్నారు. ఆయా పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు చేపట్టాలని,పోలింగ్ సిబ్బంది కేంద్రాలకు చేరుకునేందుకు వాహనములు సమకూర్చాలని అన్నారు. మాడల్ కోడ్ ను ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు అమలు పరచాలని అన్నారు.ఎన్నికల నిర్వహణకు ఆయా రిటర్నింగ్ అధికారులు ఏర్పాట్లు చేయాలనీ అన్నారు.ఆనంతరం స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఓటు హక్కు వినియోగం పై రూపొందించిన స్టిక్కర్ లను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బి.ఎస్.లత, దివాకర, ఆర్డీవోలు నరసింహ మూర్తి ,రాజేశ్వర్ ,వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి చేరిక



చిన్న శంకరంపేట్- ప్రభాతసూర్యుడు : అధికార పార్టీ నాయకుల బెదిరింపులకు భయపడవద్దని కచ్చితంగా పద్మాదేవేందర్ రెడ్డి అవినీతి చరిత్రను బయటపెడతామని రామయంపేటలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మైనంపల్లి హనుమంతరావు అన్నారు. మెదక్ నియోజకవర్గంలోని గణపురం సర్పంచ్ నోముల సబిత, మాజీ ఎంపిటిసి నోముల శ్రీకాంత్, జక్కన్నపేట సర్పంచ్ సిద్ధమ్మ సాయిలు, నాగపూర్ సర్పంచ్ రాజేందర్ రెడ్డి, పేరూరు సర్పంచ్ జానకిరామ్ రెడ్డి లతోపాటు సుమారు 300 మంది అధికార పార్టీ బి ఆర్ఎస్ కు చెందిన నాయకులు మైనంపల్లి హనుమంతరావు సమక్షంలో కాంగ్రెస్ లోకి చేరారు. ఈ సందర్భంగా సభను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ మీ కుటుంబ సభ్యునిగా డాక్టర్ రోహిత్‌ను ఎమ్మెల్యేగా గెలిపించుకోవాల్లని ఎవరైనా ఆపదలో ఉన్నారంటే మీ ముందు నిలుస్తామని ఆయన అన్నారు. అనంతరం జప్తి శివుని గ్రామంలో ప్రచారం చేపట్టారు.ఈ కార్యక్రమంలో శంకరంపేట సర్పంచ్ రాజిరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీమాన్ రెడ్డి, ఆవుల గోపాల్ రెడ్డి, మేడి గణేష్ ముదిరాజ్, అడ్వకేట్ జీవన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బతుకమ్మ వేడుకలు

మెదక్- ప్రభాతసూర్యుడు : మెదక్ జిల్లా రామాయంపేట లోని స్నేహ డిగ్రీ కళాశాలలో స్నేహ విద్యాసంస్థల చైర్మన్ వలిశెట్టి సత్యనారాయణ ఆధ్వర్యంలో స్నేహ డిగ్రీ కళాశాలలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించిన విద్యార్థినిలు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామాయంపేట తాసిల్దార్ రజనీకుమారి పాల్గొన్నారు. స్నేహ డిగ్రీ కళాశాల జూనియర్ కళాశాల విద్యార్థినిలు బతుకమ్మ ఆటలు ఆడి పాటలు పాడారు.

## పవన్ తో కిషన్ రెడ్డి భేటీ

హైదరాబాద్- ప్రభాతసూర్యుడు : లంగాణ ఎన్నికల్లో బీజేపీ గేర్ మార్చినట్టు కనిపిస్తోంది. ఓ వైపు అభ్యర్థులను ఖరారు చేసే కసరత్తు చేస్తూనే మద్దతు కూడగట్టే ప్రయత్నం చేస్తోంది. అందులో భగంగానే జనసేన మద్దతు కోరారు. పవన్ కల్యాణ్‌తో ప్రత్యేకంగా సమావేశమైన బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్ రెడ్డి, ఎంపీ లక్ష్మణ్ మాట్లాడారు. ఈ ఎన్నికల్లో మద్దతు ఇవ్వాలని రిక్వస్ట్ చేసినట్టు తెలుస్తోంది.తెలంగాణ ఎన్నికల నోటిఫికేషన్ త్వరలోనే రానుంది. ఇప్పటికే బీఆర్ఎస్ అభ్యర్థులను ప్రకటించేసి రాజకీయ రణ క్షేత్రంలో దూసుకెళ్తోంది. కాంగ్రెస్ కూడా మొదటి జాబితాను ప్రకటి ంచింది. ఇవాళ్టినుంచి రాహుల్, ప్రియాంక తెలంగాణలో పర్యటించనున్నారు. ఇప్పుడు బీజేపీ కూడా స్పీడ్ పెంచినట్టు కనిపిస్తోంది.

## విద్యుత్ డిజిటల్ చెల్లింపులపై అపోహలు వద్దు

**- టి.విద్యుత్ ఉద్యోగుల సంఘం 327 జిల్లా కార్యదర్శి ఎన్. రాంజీ నాయక్**




జగిత్యాల - ప్రభాతసూర్యుడు : విద్యుత్తు వినియోగదారులు డిజిటల్ చెల్లింపు పై ఎలాంటి అపోహలు పడవద్దని తెలంగాణ విద్యుత్ ఉద్యోగుల సంఘం 327 జిల్లా కార్యదర్శి ఎన్ రాంజీ నాయక్ అన్నారు.బుధవారం జిల్లా కేంద్రంలోని విద్యానగర్ ప్రాంతంలో విద్యుత్ వినియోగదారులకు బిల్లుల చెల్లింపులపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిజిటల్ విధానాల్లో మీ విద్యుత్ బిల్లులు చెల్లించినట్లయితే మీ విలువైన సమయం వృధా కాకుండా ఉంటుందని అన్నారు. అంతే కాకుండా డిజిటల్ ద్వారా బిల్లు చెల్లించగానే అప్డేట్ అవుతుందని దీనిపై ఎలాంటి అపోహలు అవసరం లేదని అన్నారు. సకాలంలో బిల్లులు చెల్లించి మెరుగైన విద్యుత్తును పొందటానికి సంస్థకు సహకరించాలని వారు కోరారు..కలెక్షన్ సెంటర్ లోనే బిల్లు చెల్లించడానికి వచ్చినట్లయితే వినియోగదారుల సమయం వృధా అవుతుందని దానికి ప్రత్యామ్నాయంగా ఫోన్ పే, గూగుల్ పే లాంటి డిజిటల్ చెల్లింపులను వినియోగించుకోవాలని వినియోగదారులను కోరారు.ఈ కార్యక్రమంలో ఏవో భూమేష్ ,జేఏవో రాజేశం, ఎల్.ప్రకాష్, రమేష్, సుధాకర్ ,ఎండి తాప్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

## 'జాతీయ ఉత్తమ నటుడు'కి ఘన స్వాగతం

హైదరాబాద్- ప్రభాతసూర్యుడు : ఢిల్లీలో జాతీయ అవార్డుల ప్రదానోత్సవంలో పాల్గొని తిరిగి హైదరాబాద్కు చేరుకున్న ఐకాన్ స్టార్ అల్లు అర్జున్కు అభిమానుల నుంచి ఘన స్వాగతం లభించింది. నిన్న జరిగిన ఈ వేడుకలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా జాతీయ ఉత్తమ నటుడు అవార్డును అల్లు అర్జున్ అందుకున్నారు. ఈరోజు హైదరాబాద్లోని ఆయన నివాసం చేరుకోగా.. వందలాది మంది అభిమానులు ఆయనకు స్వాగతం పలికారు.

Printed, Published and Owned by CHERUKU UPENDAR, Printed at Akshaya Printers, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, EDITOR CHERUKU UPENDAR, PUBLICATION at HAMSA PUBLICATIONS, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, E-mail: upendrabbk@gmail.com, RNI:TELTEL12215